తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
22 మార్చి 2024
పేజీలు : 08



## ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఎస్పీ యోగేష్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
ఎస్ఎస్‌సి పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని గర్ల్స్ హై స్కూల్ గ్రౌండ్ స్కూల్ లో పరీక్ష కేంద్రలను సందర్శించి అక్కడ పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యల గురించి ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు అధికారులు ,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 4లో..

# అభివృద్ధి నా అభిమతం

- కుల మతాలకతీతంగా అందరూ సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలి
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)
కుల మతాలకు అతీతంగా అందరూ సోదర భావంతో





కలిసిమెలిసి ఉండాలని, రాబోయే రోజుల్లో మహబూబ్ నగర్‌ను అభివృద్ధి చేయడమే నా అభిమతమని, కుల మతాలకు అతీతంగా అందరం కలిసి అభివృద్ధికి సహకరించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సద్దలగుండు ప్రాంతంలోని అలిబా అబ్దుల్లా మజీద్‌లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన ముస్లిం మత పెద్దలచే ఉపవాస దీక్ష లను విడిపించారు. 4లో

## కన్నకొడుకును కడతేర్చిన కసాయి తల్లి

అక్రమ సంబందానికి ఆడ్డు వస్తున్నాడని ఘాతుకం

**బిజినేపల్లి, మార్చి 21 (జనం సాక్షి):**
అక్రమ సంబందానికి ఆడ్డు వస్తున్నాడన్న కోపంతో కన్నకోడుకు దేగ హరికృష్ణ(11)ను కన్నతల్లి కడతేడ్చిన ఘటన కలకలం రేపింది. బంధువులు, గ్రామస్తులు గురువారం తెలిపిన వివరాల మేరకు నాగర్కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన దేగ రమీందర్, దేగ లక్ష్మిలు ఇద్దరు భార్యభర్తలు.
4లో



## అక్రమంగా నిల్వ ఉంచిన 71 లీటర్ల మద్యాన్ని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**మక్తల్ మార్చి 21 (జనంసాక్షి)**
పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో యాద్గిరి బార్డర్ లో ఉన్న సంకలాపూర్ గ్రామ శివారులో జగదీష్ అనే వ్యక్తికి చెందిన ఒక డబ్బాలో 71 లిటర్స్, 28,380/- రూపాయల విలువ గల మద్యం నిల్వ ఉంచినందున పక్క సమాచారంతో 4లో..



## రాయపోల్ మండల కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు

- గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలి
- పౌష్టికారంతోనే సంపూర్ణ ఆరోగ్యం
- చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి
- గజ్వేల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సరిత

**దౌల్తాబాద్ మార్చి 21(జనం సాక్షి)**
పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని గజ్వేల్ ఐసిడిఎస్ సిడిపిఓ సరిత అన్నారు. పోషకహర వారోత్సవాల్లో భాగంగా గురు వారం రాయపోల్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన చిరుధాన్యాల ప్రాముఖ్యత. పౌష్టికాహారం చిరుధాన్యాల స్టాల్స్‌ను వైద్యాధికారి డాక్టర్ బల్ల మారాజు, ఎస్సై రఘుపతి, అంగ న్వాడి సూపర్వైజర్ షబానాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలనుద్దేశించి మా ట్లాడారు. గడుస్తున్న కాలానికి అనుగు ణంగా ఆహారపు అలవాట్లలో మార్పు లు వస్తున్నాయని, సంపూర్ణ ఆరోగ్యంతో పాటు చిన్నారులకు ఆహారం, ఆట, పాటలు, ప్రేమతో విద్యనందించే అంగ న్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. అలాగే చిన్నారులు పాఠశాల లకు భయం లేకుండా వెళ్లడానికి చదవ డం, రాయడం, జ్ఞాపకశక్తితో పాటు మెద డు అభివృద్ధి చెందాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో విద్యతోపాటు, బొమ్మలు వేయిం చడం, మాట్లాడించడం, ఆహారపు అలవా ట్లలో భాగంగా చిరుధాన్యాలు, ఆకుకూర లతో కూడిన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తామన్నారు. మార్చి 8 నుంచి 23 వరకు అన్ని గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో, సెక్టర్ లెవెల్, ప్రాజెక్టు లెవెల్‌లో అంగన్వాడీ పోషణ పక్వాడ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరుగుతుం దన్నారు. సబ్ సెంటర్ లెవెల్‌లో బాలింతలకు, చిన్నారులకు హెల్త్ చెకప్ నిర్వహిస్తామన్నారు. రక్తహీ నత తగ్గించేందుకు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆకుకూరలతో పాటు చిరు ధాన్యాలను అందిస్తామని, రాగులు, జొన్నలు, పెసర్లు, సజ్జలు, బబ్బర్లు,



ఉలువలు, పప్పులు మొదలగు వాటిని ఆ హారంగా అందిస్తామని తెలిపారు. అంగ న్వాడీ సెంటర్లలో పోషణ పక్వాడ్ కార్యక్ర మంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యా సం, అన్న ప్రసన్న, గర్భిణీ స్త్రీలకు సీమ ంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఓ శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ వినోద, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డి నేటర్ కిరణ్ పాండే, పంచాయతీ కార్య దర్శి శివకుమార్, కేజీవీబీ ఎస్ఓ సుగంధ లత, ఏఈఓ ప్రశాంత్, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ నుంచి మెదక్ ఎంపీ సీటు కోసం హరికృష్ణ ముమ్మర ప్రయత్నాలు

- బీసీ వర్గాల నుంచి హరికృష్ణకు సంపూర్ణ మద్దతు
- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

**శివ్వంపేట మార్చి 21 (జనం సాక్షి):**
బిసిలను రాజ్యాధికారం కోసం అన్నీ వర్గాలను ఏకం చేసి చట్టసభల్లో జనాభా ప్రకారం అవకాశం కల్పించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు, శివ్వంపేట ఎంపిపి కల్లూరి హరికృష్ణ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేసేందుకు బీసీ వర్గాల నుంచి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇటీవల బీసీ ముఖ్య రాజకీయ నాయకుల సమావేశం హైదరాబాదులో జరిగింది. ఈ ముఖ్య సమావేశానికి ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి కాకుండా వివిధ జిల్లాల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు



హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టసభలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఉమ్మడి మెదక్ జిల్లాలో యంగ్ డైనమిక్ లీడర్, పేదల పెన్నిధి, ప్రజలలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావులు ఏ పిలుపునిచ్చిన బీఆర్ఎస్ పార్టీ కోసం ముందుండీ కార్యక్రమాలకు నిర్వహిస్తూ, బిఆర్ఎస్ పార్టీలో కీలక వ్యక్తిగా పనిచేస్తున్న బీసీల ముద్దుబిడ్డ కల్లూరి హరికృష్ణకు బిఆర్ఎస్ పార్టీ నుండి మెదక్ పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని ఈసారి చట్టసభలోకి కల్లూరి హరికృష్ణను పంపాలని బీసీ సంక్షేమ జాతి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హరికృష్ణకు సంపూర్ణ మద్దతు పలికారు. మంచి నాయకుడిగా పేరు సంపాదించుకున్న కల్లూరి హరికృష్ణను మనమంతా కలిసి కట్టుగా ఉండి మెదక్ ఎంపీగా చట్టసభలోకి పంపుతామని బిసి ప్రజా ప్రతినిధులు ముక్తకంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, తెలంగాణా రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కీలక ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన పలువురు ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మెట్టు గంగారం, ఉపాధ్యక్షులు మల్లికార్జున గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ కుమార్, నాగరాజు, క్రిష్ణగౌడ్, బాలేష్ బిసి సంక్షేమ సంఘం ప్రజాప్రతినిధులు ఉన్నారు.



## మున్సిపాలిటీలో తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంకు మిత్తల్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపాలిటీలలో సమస్యలు తదితర వాటిపై చర్చించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా వేసవిలో నీరందేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా ఎంతమంది దరఖాస్తు చేసుకున్నా తెలియజేయా లన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం కొలతలు తదితర వాటిపై చర్చించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలి

### అంగన్వాడి సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ

**గద్వాల నడిగడ్డ, మార్చి 21 (జనం సాక్షి)**
గర్భిణీలు, బాలింతలు, ఫ్రీ స్కూల్ పిల్లలకు పోషక విలువలు ఉన్న ఆహారం అందించాలని వడ్డేపల్లి అంగన్వాడి సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం, తిమ్మాజి పల్లె అంగన్వాడి సెంటర్ లో పోషకపక్షం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారము నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టిక ఆహారము తీసుకుంటే కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసము అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎస్ .ఫరీదా, సలోమి, నాగేంద్రమ్మ, గర్భవతులు, బాలింతలు, అక్షరాభ్యాసకులు, సామూహిక శ్రీమంతులు, ఏఎన్ఎంలు అంగన్వాడి ఆయలు ప్రీస్కూల్ పిల్లలు తల్లి తల్లులు పాల్గొన్నారు.





## ఎడ్ల బండి పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

### నారగడ్డ చెన్నకేశవస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**మక్తల్, మార్చి 21 (జనంసాక్షి)**
మక్తల్ మండలంలోని ముస్లాయి పల్లి గ్రామంలో నారగడ్డ చెన్నకేశవుల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం ఎడ్ల బండ్ల లాగుడు పోటీలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఇట్టి పోటీలను మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఎద్దుల గిరక పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నారగడ్డ చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదా లుస్వీకరించారు. కృష్ణానది పరివాహక ప్రాంతం లో గల ఇట్టి ఆలయం ఎంతో మహిమాన్వితంతో ప్రసిద్ధి చెందిన అని చెప్పవచ్చు. ఈ కార్యక్రమ ంలో మాజీ జడ్పీటిసి లక్మారెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డం పల్లి హన్మంతు, మాజీ ఉపసర్పంచ్ కట్ట సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలి తా యప్ప, విష్ణు వర్ధన్ రెడ్డి, గోవిందు, నరసిం హులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన మెదక్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ నాయకులు

**చిన్నశంకరంపేట మార్చ్ 21 జనం సాక్షి**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ. నగరి గారి ప్రీతామ్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చెర్మెన్‌గా ఎన్నికైనందున మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీ జంగర్ల గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి బై రామ్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కొరివిపల్లి రామయంపేట ఎస్సీ సెల్ మండల్ చెర్మెన్‌గా భాస్కర్, శంకరంపేట ఎస్సీ సెల్ చైర్మన్ మడురి మల్లేష్, సంగాయపల్లి మాజీ ఉప సర్పంచ్ కార్న్ సాయిలు, అరేకెల గ్రామం చిట్యాల అనుదీప్ తదితరులు నాగారి ప్రితంను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర దళిత జాతి అభివృద్ధి కొరకు కృషి చేయాలని కోరారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**కొమురవెల్లి మార్చి 21(జనం సాక్షి)**
18 సంవత్సరాల నుండి నా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు దరఖాస్తు చేసుకోవాలి ఓటు హక్కును వినియోగించుకోవాలి. నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ కటకం అమరేందర్ అన్నారు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని ఒక్క ఓటు హక్కుతో దేశ పరిస్థితిని మార్చగలం కావున 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువకులు ఓటు హక్కు దరఖాస్తు చేసుకొని మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని నెహ్రూగా కేంద్ర వాలంటీర్ కటకం అమరేందర్ పిలుపునిచ్చారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్పీ పార్టీ ఒంటరిగానే పోటీ

**కల్వకుర్తి మార్చి 21(జనం సాక్షి)**
బహుజన్ సమాజ్ పార్టీ కల్వకుర్తి అసెంబ్లీలో, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ లు బీసమొళ్ళ యోసేఫ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలోకి వ్యక్తులు వస్తుంటారు, పోతుంటారు అనీ స్పష్టం చేశారు. పార్టీ నిరంతరం నడుస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్పీ పార్టీ 17స్థానాల్లో ఒంటరిగానే పోటీ చేస్తుందని అన్నారు. దేశంలో, రాష్ట్రములో ఏ కూటమితో బిఎస్పీ పార్టీకి పొత్తులు లేవనీ తెలిపారు. నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా శ్రమించి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్పీ అభ్యర్థి గెలుపు కోసం పని చేద్దామని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కుట్రలకు బహుజనులు బలి కావొద్దని కోరారు. కెసిఆర్ జిత్తులమారి నక్క అనీ విమర్శించారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన కెసిఆర్, ఇప్పుడు బహుజనులను మోసం చేస్తున్నారనీ ఎద్దేవా చేశారు. కెసిఆర్ కుట్రలను దీటుగా ఎదుర్కొని, బిఎస్పీ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి అసెంబ్లీ ఇంచార్జ్ ఎట్టి ఆంజనేయులు మరియు కల్వకుర్తి అసెంబ్లీ కార్యదర్శి రమేష్ నాయక్ రాజు సామ్రాట్, విద్యార్థి రమేష్ మండల ఇంచార్జ్ కావలి మహేష్,కల్వకుర్తి మండల అధ్యక్షులు రమేశ్, మహేష్, జంగయ్య, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతిభద్రతల పరిరక్షణకే కవాతు

## కృష్ణ ఎస్సై ఎస్ఎమ్ నవీద్




**కృష్ణ మార్చి 21 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే, శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో (ఐటి బిపి) ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించ డమే లక్ష్యం అని ఎస్సై ఎస్ఎమ్ నవీద్ తెలిపారు. గురువారం సాయంత్రం కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన గుడెబల్లూరు, ముడుమల్ గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై షేక్ మహమ్మద్ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మరియు ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అలాగే ప్రజలందరికీ జిల్లా పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ప్రజల్లో ధైర్యాన్ని కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది, మొదలగు వారి పాల్గొన్నారు.

# మక్తల్ గ్రంథాలయానికి కనీస వసతులు కల్పించాలి

**మక్తల్ మార్చి 21 (జనం సాక్షి)**



మక్తల్ నియోజకవర్గంలో ఉన్న మక్తల్, మాగనూరు, కృష్ణ, ఉట్కూర్, అమరచింత, ఆత్మకూరు, నర్వ మండలాలలో ఉన్న గ్రంథాలయాల్లో కనీస వసతులు కల్పించాలని పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రుద్రసముద్రం రామలింగం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు గ్రంథాలయాలకు వచ్చే విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల అధికారులు నిత్యం గ్రంథాలయానికి వెళ్తుంటారు. గ్రంథాలయం విద్యార్థులకు దేవాలయంలా ఉపయోగపడుతుంది అని అన్నారు. అలాంటి గ్రంథాలయాల్లో మక్తల్ నియోజకవర్గాల్లోని గ్రంథాలయాన్ని పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రంథాలయా నికి వచ్చే నిధులు నిధులు కూడా గ్రంథాలయాన్ని నిర్వహించే ఉద్యోగులకు జీతాలు కూడా గత అరు మాసాలుగారావడం లేదని వారు అన్నారు. కనీసం నీటి వసతి లేదు రోజువారిగా వచ్చే దిన పత్రికలు సైతం గత పది రోజుల నుంచి రావడంలేదని పాటకులో ఆందోళన చెందుతున్నారు. ఈ గ్రంథాలయం పై మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేక దృష్టి పెట్టి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలమూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి రుద్రసముద్రం రామలింగం, జిల్లా అధ్యక్షులు నారాయణ, గోపాల్ రెడ్డి, కిష్టప్ప, తిప్పన తదితరులు పాల్గొన్నారు.

# ఉలిగేపల్లిలో ఈతకు వెళ్లి బాలుడు మృతి



కన్నీరు మున్నీరైన ఉపాధ్యాయులు, తోటి విద్యార్థిని విద్యార్థులు

**మల్దకల్ మార్చి 21 (జనం సాక్షి)**

మండల పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలో బుధవారము బోయ హుస్సేన్ కొడుకు బోయ వీరేందర్ (13) ఈతకు వెళ్లి మృతి మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. మధ్యాహ్నము బుధవారం మధ్యాహ్నం స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లాడు.సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు అనుమానంతో బావి దగ్గరికి వెళ్లి చూస్తే బావిలో శవం కనిపించింది. దీంతో కుటుంబ సభ్యులు రోదనలతో విషాదఛాయలు అలుముకున్నాయి. విద్యార్థి వీరేందర్ చనిపోయిన విషయం తెలుసుకున్న బిజ్వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు గురువారం ఉలిగేపల్లి గ్రామానికి చేరుకొని వీరేందర్ భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. తల్లిదండ్రులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఎండాకాలం విద్యార్థులు బోరు బావుల దగ్గర ఈతరాని చిన్న పిల్లలు ఈతకు వెళ్లకుండా జాగ్రతగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎన్.విజయ్ భాస్కర్, ఉపాధ్యాయులు కె.విజయ్ భాస్కర్, ప్రతాప్ రెడ్డి, వి.శ్రీనివాసులు, మస్తాన్ మియా, రత్నమాల, భాగ్యలక్ష్మి, ఆజిత్, వేణు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# 23న భూరైతు సదస్సు కరపత్రాలు విడుదల

**మల్దకల్ మార్చి 21 (జనం సాక్షి)**

మల్దకల్ మండల కేంద్రంలో గురువారం భూ రైతు సదస్సు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రైతాంగ సమితి మల్దకల్ మండలం అధ్యక్షుడు బెక్కు కృష్ణ, రైతులు నర్సింలు, చిన్న వెంకన్న, రామరాజు, తిరుమలేశు, రాజు పాల్గొన్నారు. ఈ నెల 23వ తేదీ భూ సదస్సు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని సాగు చేస్తున్న భూములకు పట్టాలివ్వాలి, కరువు గత సంవత్సరము నెలకొన్న కారణంగా రైతులు చాలా నష్టపోయారు కరువు ప్రకటించి నష్టపరిహారం ఇవ్వాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలనే వివిధ డిమాండ్లతో వివిధ గ్రామాల రైతులు కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, రామకృష్ణ, మద్దిలేటి, అగ్గి నడిపి ఆటో దేవరాజు, గార్లపాడు జమ్మన్న, తాటికుంట బుడ్డన్న, దావీదు, మోహన్, రాజు, కురువరాముడు, రైతులు పాల్గొన్నారు.



# మల్లెపల్లి మల్లికార్జున కుటుంబానికి అండగా నిలుస్తాం

## మాదిగ జాగృతి సంఘం (ఎంజెఎస్) నారాయణపేట జిల్లా కమిటీ

**మక్తల్, మార్చి 21 (జనం సాక్షి)**

ఊట్కూరు మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన ధర్మ సమాజ్ పార్టీ ఊట్కూరు మండల నాయకునిగా పనిచేస్తూ మల్లికార్జున్ గత పది రోజులుగా అనారోగ్యంగా బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందడం జరిగింది. అయితే (మాదిగ జాగృతి సంఘం) ఉట్కూరు మండల్ నాయకులు వేణు ఆధ్వ ర్యంలో మల్లికార్జున్ అంత్యక్రియలో పాల్గొని. వారి కుటుం బానికి అన్ని విధాలుగా మాదిగ జాగృతి సంఘం తోడుగా ఉంటదని భరోసానిస్తూ వారి కుటుంబానికి రూ.5000 ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా నాయకులు కో కన్వీనర్ ఈశ్వర్ జిల్లా మీడియా కన్వీనర్ కర్నే బాల్ రాజ్ ఉట్కూరు మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, కృష్ణ, సంజీవ్, మక్తల్ మండల నాయకులు గువ్వల శివరాజ్. జి రాజు, పీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రుక్మిణి సైత పాండురంగ స్వామి దేవాలయ 20వ వార్షికోత్సవం

**వెల్దుర్తి మార్చి 21 (జనం సాక్షి)**



మాసాయిపేట మండల కేంద్రంలో వెలసిన రుక్మిణి సైత పాండురంగ స్వామి దేవాలయ 20వ వార్షికోత్సవ వేడుకలు కన్నుల పండుగ జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డితో పాటు నరసాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారి ఇరువురికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిరంజన్ శర్మ మాట్లాడుతూ.. కొన్ని వందల సంవత్సరాల నాటి చరిత్ర కలిగిన ఈ దేవాలయం పాండురంగడు భక్తులకు కొలిస్తే కొంగు బంగారంలా ఉంటాడని ఎంతో మహిమలు కలిగిన స్వామి అని ఎంతోమంది స్వామిని తరించి దర్శించుకున్నారన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**వెల్దుర్తి మార్చి 21 (జనం సాక్షి)**

వెల్దుర్తి మండలం రామయ్య పల్లి గ్రామానికి చెందిన అరిగే కుమార్ వయసు 42 అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం జరిగింది. ఇతనికి భార్య భూలక్ష్మి ఇద్దరు పిల్లలు ఉండగా పదేళ్ల క్రితమే భార్య జిన్నారం మండలంలోని ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తుందని తెలిపారు. మృతుడు అదే గ్రామంలో తన తల్లితో ఊర్లోనే ఉంటున్నాడు మంగళవారం నాడు రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి బుధవారం నాడు రాత్రి గుడిసెలో శవమై కనిపించాడు. తల్లి ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్ఐ నవత గౌడ్ ఘటనా స్థలాన్ని చేరుకొని డాగ్ స్క్వార్ క్లోజ్ టీం రప్పించడం జరిగింది. సంబంధించిన ఆధారాలు స్వీకరించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవత గౌడ్ తెలిపారు.



## ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఎస్పీ యోగేష్

మొదటి పేజీ తరువాయి..

ప్రజలు గుంపులు ఉండకుండా జాగ్రత్త పడాలని, అలాగే అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించడం చేయరాదని, ముఖ్యంగా పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాలలో సెల్ఫోన్‌లను ఉపయోగించరాదు అని తెలిపారు. అలాగే ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని సూచించారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని, ముఖ్యంగా సిసి కెమెరాల పనితీరుపై సంబందిత పరీక్షా కేంద్రం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేశించాలని ఎస్పీ సూచించారు. పరీక్షలు ప్రారంభమైనప్పటి నుండి అయిపోయే వరకు పోలీసు అధికారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ పరీక్ష కేంద్రాల వద్ద పరిస్థితి తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎస్పీతో పాటు సిఐ. శివ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు.

## కన్నకొడుకును కడతేర్చిన కసాయి తల్లి

మొదటి పేజీ తరువాయి..

వారికి ముగ్గురు కొడుకులు ఉండగా వారిలో చిన్నవాడైన హరికృష్ణ తల్లిదండ్రుల వద్దే ఉంటూ చదువుకుంటున్నాడు. పెద్ద కుమారులు ఇద్దరు గురుకుల పాఠశాల్లో అక్కడే ఉండి చదువుకుంటున్నారు. భర్త రవీందర్ మద్యానికి బానిస కావడంతో అదే గ్రామానికి చెందినఒక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుంది. ఫుల్లుగా తాగిన భర్త మద్యం మత్తులో నిద్రించిన తర్వాత ఆక్రమ సంబందం ఉన్న వ్యక్తి ఇంటికి రావడాని హతుడు హరికృష్ణ చూశాడని గుర్తించిన తల్లి కొడుకు ఆడ్డు తొలగించు కోవాలని మర్మాంగాలపై గాయపర్చడంతో పాటురోకలి బండతో తలపై బలంగా కొట్టి బెడ్ సీట్లో ఇంటి ముందున్న నీటి తోటిలో వేసింది. నీటితోటిలో పడిమృతి చెందాడని భర్తను గ్రామస్తులను నమ్మించే ప్రయత్నం చేసింది. కాని అనుమానం వచ్చిన బందువులు నిలదీయడంతో తానే చంపినట్లు ఒప్పుకుందని బంధువులు తెలిపారు. ఈఘటనపై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో బాలుడి శవాన్ని పోస్టుమార్టంకు తరలించి ని ందితురాలిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు బాలుడి తండ్రి రవీందర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగ శేఖర రెడ్డి తెలిపారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన 71 లీటర్ల మద్యాన్ని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

మొదటి పేజీ తరువాయి..

ఉట్కూర్ ఎస్సై శ్రీనివాసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి మద్యం పట్టుకుని పోలీస్ స్టేషన్ కి తరలించినట్లు ఎస్సై శ్రీనివాసన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన జగదీష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా బెల్టు షాపులలో మద్యం అక్రమంగా నిల్వ ఉంచిన, అమ్మిన, సరఫరా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొవడం జరుగుతుందని హెచ్చరించారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**నర్సాపూర్, మార్చి 21 (జనం సాక్షి)**



హత్నూర మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి ఆకర్షితులై ఉద్యమకారులు బిఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరడం పై హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే నర్సాపూర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ ఖాళీ అవుతుందని అన్నారు. ఉద్యమకారులు టిఆర్ఎస్ నాయకులు రాజు, పోచ గౌడ్, వీరేందర్, అరవింద, విష్ణు వారి అనుచరుగణంతో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, హత్నూర మండల అధ్యక్షులు కృష్ణ పాల్గొన్నారు.

# ఏప్రిల్, మే మాసాల్లో వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి టౌన్ మార్చి 21 (జనం సాక్షి)**




రానున్న ఏప్రిల్ మే నెలలలో జిల్లాలు తాగునీటి ఎద్దడి రాకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం కలెక్టరేట్లో ఆర్డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. భూగర్భ జలాల అడుగుంచడం వల్ల రానున్న ఏప్రిల్ మే నెలలో జిల్లాలో తాగునీటి పరిస్థితి నెలకొనే అవకాశం ఉన్నందున తాగునీటి సమస్య ఎక్కడ తలెత్తకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో పట్టణాలలో ఏర్పడే తాగునీటి సమస్య పరిష్కారం కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు . 08455 276155 ఈ నెంబర్కు ఫోన్ చేస్తే వీలైనంత త్వరగా తాగునీటి సమస్య పరిష్కరించబడినట్లు తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉపాధి హామీ పని జరిగే ప్రదేశాలలో తాగునీటి సౌకర్యం ఏర్పాటుతో పాటు నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. పని ప్రదేశాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధం చేయాలి అన్నారు. వడదెబ్బ తాగితే ఫస్ట్ ఎయిడ్ చేసి %జూప్తష% ఆసుపత్రికి తరలించాలి అని సూచించారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశాలు జారీ చేయాలనీ డిఆర్డిఓకు ఆదేశించారు. వృద్ధులు ,పిల్లలు ఎండలు ఎక్కువగా ఉన్నందున పగటి సమయాలలో బయటకు రావద్దన్నారు. వేసవి ముగిసే వరకు వారిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అత్యవసర పనులు ఉంటే తప్ప మధ్యాహ్న సమయంలో ఎవరు బయటకు రావద్దన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడు ఉల్లంఘనలకు పాల్పడకుండా, ప్రజల కొరకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. బస్టాప్‌లలో సన్ షెడ్ , టీన్ షెడ్ వంటివి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికలు కోడు ఉల్లంఘనలకు పాల్పడకుండా, ప్రజల కొరకు చలివేంద్రియాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది కి, ఉపాధి కూలీలకు వడదెబ్బ తగలకుండా చర్యలు తీసుకోవాలన్నారు వేసవికాలంలో మూగజీవాలకు త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. హరితహారం లు నాట్ మొక్కలకు షెడ్లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలు అడవులలో చెట్లను నరికి నిప్పు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఐకెపి , పిఏసిఎస్ ల ద్వారా ఏర్పాటుచేసే ధా న్యం కొనుగోలు కేంద్రాలులో పనిచేసే కూలీలకు టెంటు, త్రాగునీరు సౌకర్యాలు కల్పించాలన్నారు. అడవులలో చెట్లను నరికి నిప్పు పెట్టేటువంటివారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ (ఎల్ బి) ఎస్ ఈ, మిషన్ భగీరథ్ రఘువీర్, జడ్పీసీఈఓ జానకీరెడ్డి, జ్యోతి, డిపిఓ సాయిబాబా మిషన్ భగీరథ్ అధికారులు, మునిసిపల్ కమీషనర్లు, ఏంపిఓలు తదితలు పాల్గొన్నారు.

# అభివృద్ధి నా అభిమతం

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం లో ప్రతి ఒక్కరూ కూడా ఆనందంగా సంతోషంగా ఉపవాస దీక్షలు చేస్తూ, ఆ భగవంతుని యొక్క ఆశీస్సులు పొందాలని కోరుతున్నానని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా పలు అభివృద్ధి అంశాలను వారి దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగిందని వాటన్నింటికి వారు సానుకూలంగా స్పందించారని ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో చేసుకునేందుకు అవకాశం ఉంటుంది అని ఆయన చెప్పారు. కనివిని ఎరుగని రీతిలో మునుముందు మహబూబ్ నగర్ ఎంతో అభివృద్ధి చెందుతుందని, విద్య, వైద్యం, తోపాటు వివిధ కంపెనీలు మన ప్రాంతానికి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. పలు కంపెనీలు మన మహబూబ్ నగర్ కు వస్తే నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందని, మన పిల్లలకు మంచి భవిష్యత్తు కోసం ఇంటర్నేషనల్ స్కూల్స్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కూడా చేస్తున్నామని, ఎన్నో సంవత్సరాలుగా నిరూపయోగంగా ఉన్న షాదీఖాన, ఉర్దూ ఘర్ నిర్మాణం కోసం ప్రభుత్వ అనుమతి లభించిందని ఆయన స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు స్మశాన వాటికలను ఏర్పాటు చేసి రొడ్డు మార్గాన్ని కూడా ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మైనారిటీ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, సిరాజ్ ఖాద్రీ, హనీఫ్ అహ్మద్, అవేజ్, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, షబ్బీర్ అలీ, రహెమాన్ సుఫి, జహంగీర్ బాబా, హబీబ్, బి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.




## బాధితుడికి మొబైల్ ఫోన్లు అప్పగింత:ఎస్సై కురుమయ్య.

**మఖ్తల్ మార్చి 21(జనంసాక్షి)**

నర్వ మండల కేంద్రానికి చెందిన వ్యక్తి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ గురువారం బాధితులకు అందజేసినట్లు ఎస్సై కురుమయ్య తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన రాఘవేందర్ రెడ్డి దాదాపు కొన్ని రోజుల క్రితం వారి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. బాధితుడు సీఈఐఅర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయగా వారి మొబైల్ ఫోన్లను గుర్తించి దాన్ని స్వాధీనం చేసుకుని బాధితులకు పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా సెల్ పోన్ పోగొట్టుకున్నట్లయితే వివరాలను సీఈఐఅర్ ఫోర్టల్ నమోదు చేస్తే ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్ లో అందించాలని ఎస్సై కురుమయ్య కోరారు. మొబైల్ తిరిగి తన చేతికి వచ్చినందుకు సి ఈ ఐ ఆర్ పోర్టల్ చాలా ఉపయోగపడిందని తిరిగి మొబైల్ ను ఎస్సై చేతుల మీదుగా తీసుకోవడంతో వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు.

## శివ్వంపేట కేంద్ర బలగాల కవాతు

**శివ్వంపేట మార్చి 21 జనం సాక్షి :**

దేశవ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శివంపేట మండల పరిధిలోని దొంతి, కొంతాన్ పల్లి గ్రామాలతో పాటుగా మండల కేంద్రమైన శివ్వంపేట లో తూప్రాన్ సీఐ కృష్ణ పర్యవేక్షణలో గురువారం స్థానిక పోలీసు సిబ్బంది అలాగే కేంద్ర పారమిలీటరీ బలగాలతో కవాతు నిర్వహించడం జరిగిందనీ శివ్వంపేట ఎస్ఐ మైహిపాల్ రెడ్డి తెలిపారు. భారత పార్లమెంట్ ఎన్నికలను సజావు జరిగేందుకు ప్రజలందరూ సహకరించా లని వారు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున సభలు సమావేశాలకు ఇలాంటి అనుమతులు లేవని, సభలు పెట్టాలంటే కచ్చితంగా పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా శాంతి భద్రతల విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని శాఖ పరంగా కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోబడతాయని పోలీసులు హెచ్చరించారు.

